

# GVMC *e-Newsletter*

*A Monthly e - News letter of Greater Visakhapatnam Municipal Corporation*
*- September 2018*

## విషజ్వరాలు తగ్గుముఖం పడుతున్నాయి

- రాష్ట్రమానవవనరుల శాఖామాత్యులు గంటాశ్రీనివాసరావు

- జ్వరాల నివారణ, నిర్మూలన చర్యలు సంతృప్తికరం
- ప్రజలు ఇంటిని, బయట, పరిసరాలను పరిశుభ్రత పాటించాలి
- అన్ని జ్వరాలు డెంగ్యూకాదు - జ్వరం వస్తే తక్షణం పరీక్ష, ట్రీట్మెంట్
- విస్తృతంగా జ్వర నివారణ, నిర్మూలన చర్యలు
- ఒకటవజోన్‌లో జూలైలో 51, ఆగష్టులో 36, సెప్టెంబరు లో 3 కేసుల నమోదు
- ఇంటింటిని సందర్శించి, స్ప్రేయింగ్, ఫాగింగ్ చేపట్టండి
- లార్వాలు గుర్తించి నాశనం చేయండి
- అందరు కృషితో జ్వరరహితనగరంగా విశాఖ

- జోన్-1 పరిధిలో విషజ్వరాలు తగ్గుముఖం పడుతున్నట్లు రాష్ట్రమానవవనరుల శాఖామాత్యులు గంటాశ్రీనివాసరావు పేర్కొన్నారు. ఒకటవజోన్ 5వ వార్డులో హెచ్.యస్.ఎల్ లే అవుట్ రేకాన్ రెసిడెన్సీ , బృందావన్ నగర్ కాలనీలలో ఇద్దరు జ్వర బాధితుల గృహాలను సందర్శించి పరామర్శించారు. జ్వరాల నిర్మూలన, నివారణ కోసం వార్డు బృందాలు చేపట్టిన చర్యలు సంతృప్తికరంగా ఉన్నట్లు వివరించారు. ప్రజలు ఇంటిని, బయట, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని దోమల వ్యాప్తి అరికట్టడంలో బాగస్వాములు కావాలని కోరారు. అన్ని వ్యాధులు డెంగ్యూ కాదని, విషజ్వరాలను కూడా డెంగ్యూగా పరిగణించడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. జ్వరం వచ్చిన వెంటనే పరీక్ష చేసుకొని చికిత్స తీసుకోవాలని పేర్కొన్నారు. ఒకటవ జోన్‌లో జూలైలో 51, ఆగష్టులో 36, సెప్టెంబరు లో మూడు కేసులు నమోదైనట్లు మంత్రి స్పష్టం చేస్తూ దోమలనివారణ, నిర్మూలన చర్యలు సంతృప్తికరంగా ఉన్నట్లు వెల్లడించారు.

అదేవిధంగా వార్డు స్థాయి బృందాలు అన్ని గృహాలను సందర్శించి సర్వయిలెన్స్ చేస్తున్నారని, ప్రతి ఇంటిని స్ప్రేయింగ్, ఫాగింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు.

జివియంసి కమిషనర్ హరినారాయణన్ నగరంలో తీసుకొంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం వాంబేకాలనీ, సుద్ద గెడ్డలలో పొదలు తొలగించడం, మురుగునీటి ప్రవాహానికి తీసుకొంటున్న చర్యలు తెలిపారు.

పర్యటనలో జోన్ 1 ప్రత్యేక అధికారి సోమన్నారాయణ, జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు, ఇ.ఇ ఉదయ్‌కుమార్, ఏ.యం.ఓ.హెచ్‌డా.యస్.జయరాం, జోనల్ సిబ్బంది, వార్డు సిబ్బంది పాల్గొన్నారు.



GVMC Commissioner Sri M Harinarayanan inspecting on Seasonal diseases, surveillance at KGH.

## విజయవంతమైన శానిటైజేషన్ స్పెషల్ డ్రైవ్

- కమిషనర్ హరినారాయణన్

- 5000 సాధికార మిత్రలు - 500 పర్యవేక్షకుల సర్వే
- జోనల్, వార్డు స్థాయి ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ
- 22, 23 తేదీలలో 5,97,417 గృహాల సందర్శన
- 19,600 లార్వాలు (బ్రిడింగ్ పాయింట్స్) గుర్తింపు
- 31600 గృహాలను పరిశీలించవలసి ఉంది
- ప్రజలలో అవగాహన పెంపొందించడానికి దోహదం
- జివియంసి, జివియంసి అధికారులు సిబ్బందికి గుర్తింపు
- జ్వరం కేసుల గుర్తింపు, రక్తపరీక్ష, చికిత్స
- అందరు అధికారులు, సిబ్బందికి, ప్రజలకు అభినందనలు
- త్వరలో ఆరోగ్య శిబిరాల నిర్వహణ













***Smt Poonam Malakondiah Principle Secretary Medical & Health Inspecting with GVMC Commissioner Sri M Hari Narayanan.***

## జ్వరాల నివారణ చర్యలు భేష్

- వైద్యఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి పూనం మాల కోండయ్య
- జివియంసి పరిధిలో చేపట్టిన సర్వయిలెన్స్ పై సంతృప్తి
- ప్రజలను మరింత అప్రమత్తం, చైతన్యవంతం చేయండి
- 13, 21, 34 వార్డులలో పర్యటించి పరామర్శించిన కార్యదర్శి
- సీతంపేట, నరసింహనగర్, కొత్త జాలరిపేటలో జ్వర బాధితులకు పరామర్శ
- ప్రజారోగ్యం, వైద్యఆరోగ్యశాఖ, మలేరియా బృందాల పనితీరు పై ప్రశంస
- జిల్లా కలెక్టర్, కమిషనర్లకు అభినందనలు

- జివియంసి పరిధిలో జ్వరాల నివారణ, సర్వయిలెన్స్ నిర్వహణ, దోమలవ్యాప్తి అరికట్టడానికి తీసుకోంటున్న చర్యలు అభినందనీయమని వైద్యఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి. పూనం మాలకొండయ్య పేర్కోన్నారు. విస్మృత ప్రచారం (పేసివ్ సర్వయిలెన్స్) జ్వరం సోకిన వారికి చేపట్టే (యాక్టివ్ సర్వయిలెన్స్) లకు తీసుకోంటున్న చర్యలు సంతృప్తికరంగా ఉన్నట్లు తెలిపారు. 13వ వార్డు సీతంపేట లో మూడు సంవత్సరాల అబ్బాయికి డెంగూసోకి, చికిత్సపొంది, డిశ్చార్జి అయినందున వారి తల్లిదండ్రులకు జ్వర కారణాలు అడిగి తెలుసుకొన్నారు. పరిసరాలను పరిశీలించి మరింత పరిశుభ్రత పాటించాలని సూచించారు. మలేరియా సిబ్బంది పరిశీలించి స్టైన్సిలింగ్ చేసిన డేటాను పరిశిలించారు. ప్రజలు ఇంటిలో నీరు నిల్వ చేసుకోరాదని, పరిసరాలను మరింత పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కోన్నారు. జ్వరం వచ్చిన వెంటనే పరీక్ష చేయించుకొని చికిత్స పొందాలని, డెంగ్యూగా ధృవీకరించిన తరువాత డెంగూ చికిత్స ప్రారంభించాలని పేర్కోన్నారు. జిల్లాకలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జివియంసి కమిషనర్ హరినారాయణన్‌లు దోమల వ్యాప్తి అరికట్టడానికి, జ్వరాల నివారణకు చేపట్టిన కార్యక్రమాలను గురించి వివరించారు.



## రూ.260 కోట్లతో విశాఖ-భీమిలి బీచ్ అభివృద్ధి

- రాష్ట్రమానవవనరులశాఖమాత్యులు గంటా శ్రీనివాసరావు

- "టూరిజం అండ్ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్" థీంతో పర్యాటక దినోత్సవం
- అడ్వంచర్ స్పోర్ట్స్‌కు ప్రోత్సాహకం
- పర్యాటకరంగం అభివృద్ధికి విశాఖ కీలకం
- రూరల్ టూరిజం, ట్రైబల్ టూరిజంకు దోహదం
- బీచ్ డెవలప్‌మెంట్ అధారిటీ ఏర్పాటుకు శ్రీకారం
- బీచ్ టూరిజం, బుద్దిస్ట్ సర్క్యూట్ అభివృద్ధి
- స్మార్ట్‌సిటీ, సిటీ ఆప్ డెస్టినీగా విశాఖనగరం

విశాఖ బీచ్‌లో భీమిలి బీచ్‌లను రూ.260 కోట్లతో అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించినట్లు రాష్ట్రమానవవనరులశాఖమాత్యులు గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఆర్.కె.బీచ్‌లో గురువారం బీచ్ వాక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ ఏడాదికి ఆ ఏడాది పర్యాటకుల సంఖ్య విశాఖకు పెరుగుతోందని అభిప్రాయపడ్డారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక థీంతో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని ఈ సంవత్సరం టూరిజం అండ్ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ థీంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నగరంలో అడ్వంచర్ స్పోర్ట్స్ ప్రోత్సహించనున్నట్లు పేర్కొన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి విశాఖనగరం కీలకమైనదిగా భావించారు. విశాఖపట్నం రూరల్ టూరిజం, ట్రైబల్ టూరిజం, బుద్దిస్ట్ సర్క్యూట్, బీచ్ టూరిజంల అభివృద్ధికి అనువైనదిగా వెల్లడించారు. స్మార్ట్‌సిటీ -సిటీ ఆప్ డెస్టినీగా విశాఖ అంతర్జాతీయ ఖ్యాతి నార్జించినట్లు వివరించారు.

కార్యక్రమానికి జిల్లాకలెక్టర్ ప్రవీణ్‌కుమార్, వి.యం.ఆర్ డి.ఏ కమిషనర్ బసంత్‌కుమార్, జివియంసి కమిషనర్ హరినారాయణన్, టూరిజం ఆర్.డి రాధాక్రిష్ణమూర్తి, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ డి.వి.రమణమూర్తి, సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్, జిల్లా పర్యటక అధికారిణి పూర్ణిమాదేవి, వివిధ సంస్థల ప్రతినిధులు, హెూటల్స్ యజమానులు, టూర్ ఆపరేటర్స్ తదితరులు హాజరైనారు.

సాయంత్రం 5.30 గంటలకు ఆర్.కె.బీచ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.

గురువారం పర్యాటక దినం సందర్భంగా అన్ని పర్యాటక ప్రదేశాలలో ఉచిత ప్రవేశం కల్పించినట్లు మంత్రి వెల్లడించారు.

## దోమలపై సమరం చేద్దాం -సీజనల్ ఫీవర్స్ అరికడదాం

- కమిషనర్ హరినారాయణన్

- నగరంలోని అన్ని గృహాలలో సర్వయిలెన్స్ నిర్వహించండి
- ఇంటిలోని నీటి తొట్టెలు, రూఫ్ టాప్‌లు, వాటర్ ట్యాంకులను పరిశీలించండి
- ఫ్రిజ్ వెనుక డ్రిప్ బాక్స్, ఎయిర్ కూలర్‌లలో నీరు, ఫ్లవర్ వాజ్‌లు, మనీప్లాంట్ బాటిల్స్ నీరు పారబోసి, తాజాగా నిలుపుకోవాలి
- ప్రతి ఇంటిని సందర్శించి, పరిశీలించి "దోమలపైసమరం" స్టిక్కర్ అతికించండి
- కరపత్రాలు అందజేసి చైతన్యవంతం చేయండి
- ప్రతి గృహంలో "హౌస్ కీపింగ్" తరహాలో సర్వే నిర్వహించండి
- ప్రజారోగ్య సిబ్బంది, మలేరియా సిబ్బంది, సాధికార మిత్రలు చైతన్యవంతం చేయాలి
- అన్ని బ్రీడింగ్ పాయింట్స్ గుర్తించి లార్వాలు ధ్వంసం చేయండి
- జ్వరరహిత విశాఖ లక్ష్యంగా ప్రజలు సహకరించాలి
- స్పెషల్ శానిటైజేషన్‌ను విజయవంతం చేయండి

- జివియంసి పరిధిలో సెప్టెంబరు 22, 23 తేదిలలో నిర్వహించే స్పెషల్ శానిటైజేషన్ ను విజయవంతం చేయాలని కమిషనర్ హరినారాయణన్ పిలుపునిచ్చారు. రెండవజోన్ 12వ వార్డు, నాలుగవజోన్ 32వ వార్డులో డెంగూ సోకిన గృహాలను సందర్శించి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్వరం ఉంటే తక్షణం పరీక్ష చేయించాలని చికిత్స చేయించుకోవాలని హితవు పలికారు.

జివియంసి సర్వయిలెన్స్, శానిటేషన్, ఐ.ఇ.సి నిర్వహిస్తుందని పేర్కొన్నారు. సకాలంలో ముఖ్యమంత్రి ఆరోగ్యకేంద్రం, ప్రైవేటు ఆసుపత్రి, కె.జి.హెచ్‌లలో రక్తపరీక్ష, ట్రిట్‌మెంట్ తీసుకోవాలని హితవు పలికారు.

నగరంలోని అన్ని గృహాలలో సర్వయిలెన్స్ నిర్వహించాలని, ప్రతి గృహస్తునికి కరపత్రాలు దోమలపై సమరం స్టిక్కర్స్ అతికించి ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. ఇంటిలోని నీటి తొట్టెలు, రూఫ్‌టాప్‌లు, వాటర్ ట్యాంకులను పరిశీలించి లార్వాలు ధ్వంసం చేయాలని సూచించారు. ఫ్రిజ్ వెనుక, డ్రిప్ బాక్స్, ఎయిర్‌కూలర్, ఫ్లవర్‌వాజ్, మనీప్లాంట్ బాటిల్స్ లో నీరు తొలగించాలని కోరారు. అన్ని గృహాలను సందర్శించి చైతన్యవంతం చేయాలని ఆదేశించారు. దోమలను జల్లెడ పట్టి, లార్వాలను తొలగించడం ద్వారా ఆరోగ్య విశాఖకు దోహదపడాలని పేర్కొన్నారు.



**<u>రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు స్పెషల్ శానిటైజేషన్ కార్యక్రమాలలో బాగస్వాములు కావాలి</u>**

- కమిషనర్ హరినారాయణన్

జివియంసి పరిధిలోని అన్ని గృహాలకు శని, ఆదివారాలలో నిర్వహించనున్న స్పెషల్ శానిటైజేషన్ కార్యక్రమంలో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, సభ్యులు భాగస్వాములు కావాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్‌తో స్వచ్ఛ సర్వేక్షన్ 2019 నిబంధనలు, డెంగూ, సీజనల్ వ్యాధులపై నిర్వహించనున్న స్పెషల్ శానిటైజేషన్ కార్యక్రమాలపై శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు వారి యొక్క వివరాలను జివియంసి వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఆయా కాలనీలకు సంబంధించిన సమస్యలను జివియంసి దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా స్వచ్ఛసర్వేక్షణ్ రూల్స్ 2019 ని ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. అదేవిధంగా డెంగ్యూ, సీజనల్ వ్యాధులు, దోమల నివారణకోసం శని, ఆదివారం నిర్వహించే స్పెషల్ శానిటైజేషన్ కార్యక్రమంలో పాల్గొని మలేరియా ప్రత్యేక బృందాలకు సహకరించి ప్రజలను, కాలనీవాసులను చైతన్యవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రజలు, జివియంసి కలసి పనిచేయడం ద్వారా స్వచ్ఛత- ఆరోగ్యం సాధించవచ్చునని అభిలషించారు.

కార్యక్రమానికి సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్ స్వాగతం పలుకుతూ వివరాలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి, ఏపి పెర్వాజ్ కన్వీనర్ ఉదయ్‌షిర్మాణి, అందరు ఆర్.డబ్ల్యు.ఏలు, ఏ.యం.ఓ.హెచ్‌లు పాల్గొన్నారు.



<u>ప్లాస్టిక్ వేస్ట్ పెరగకుండా చర్యలు తీసుకోవాలి</u>

- యు.ఎన్.ఎక్స్‌పెర్ట్ డా.జెన్నా జెంబెక్ (Jenna Jambeck)

- ప్లాస్టిక్ వేస్ట్ -మైరైన్ పొల్యూషన్ పై స్టేక్ హెూల్డర్స్ సమావేశం
- ప్లాస్టిక్ ఉత్పత్తి -వేస్ట్ పెరగకుండా నియంత్రించుకోవాలి
- ప్లాస్టిక్ వ్యర్థాల సమర్ధ నిర్వహణ అవసరం
- ప్రత్యామ్నాయంగా కాగితం, గుడ్డ సంచులు, వినియోగం పెరగాలి

ప్లాస్టిక్ వ్యర్థాలు పెరగకుండా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని యు.ఎన్.ఎక్స్‌పెర్ట్ డా.జెన్నా జెంబెక్ (Jenna Jambeck)పేర్కొన్నారు. యు.ఎన్.డి.పి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజిమెంట్ పై స్టేక్ హెూల్డర్స్ తో సోమవారం సమావేశం కాన్ఫరెన్స్ హాలులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత 20 సంవత్సరాలుగా ప్లాస్టిక్ వ్యర్థాలు, గ్లోబల్ వేస్ట్ సమస్యలపై రీసెర్చ్ చేస్తున్నట్లు వివరించారు. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా ప్లాస్టిక్ పాలసీ కోసం గ్లోబల్ ఓషన్ కమిషన్ పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. 2015 నాటికి ప్లాస్టిక్ వేస్ట్ 6. 3 బిలియన్ మెట్రిక్ టన్నులుండగా 2050 నాటికి 12 బిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుకునే అవకాశం ఉన్నట్లు ఒక అంచనాగా వివరించారు. అదేవిదంగా ప్లాస్టిక్ ఉత్పత్తులు కూడా పెరిగే అవకాశం ఉ న్నందున ప్రతి ఒక్కరుప్లాస్టిక్ ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకంపై స్వయం నియంత్రణ పాటించాలని పిలుపునిచ్చారు. ఏ.యు ప్రొఫెసర్ బాల ప్రసాద్, ఉదయభాస్కర్ రెడ్డి, డా.షిరీన్ రెహమాన్, ఎన్.జి.ఓ హట్టగడి, సుచిత్ర, ఫ్లుయెంట్ గ్రిడ్ రవికాంత్, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, తదితరులు పలు సలహాలు, సూచనలు చేశారు. యుఎన్‌డిపి కన్వీనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## <u>వి(శాంత జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలి</u>

- అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి

జివియంసిలో అనేక సంవత్సరాలు విధులు నిర్వర్తిస్తూ రిటైర్ అవుతున్న వారి వి(శాంత జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడవాలని అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ఆకాంక్షించారు. కాన్ఫరెన్స్ హాలులో రిటైరవుతున్న 6 మందిని శనివారం ఆయన అభినందించి సన్మానించారు. డి రాంబాబు, (ప్రాజెక్టు కోఆర్డినేటర్ యుసిడి విభాగం, బి.ఎన్.భాస్కర్ సూపరిండెంట్, పి లక్ష్మి శానిటరీ సూపర్‌వైజర్, జె. అప్పారావు వర్క్ ఇన్‌స్పెక్టర్ యుజిడి విభాగం, ఎమ్.నర్సినాయుడు జూనియర్ అసిస్టెంట్, ఎమ్ బాబురావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బిడిఆర్ రిటైర్‌అయ్యారు. అందరి వి(శాంతజీవితం ఆరోగ్యంగా ఆనందంగా గడవాలని భగవంతుడు సంపూర్ణఆయురారోగ్యాలను (ప్రసాదించాలని పేర్కొన్నారు. విధుల్లో చేరిననాడు పదవీవిరమణ తప్పదని తెలిపారు. జివియంసికి చేసిన సేవలు అభినందనీయంగా వెల్లడించారు.

రిటైర్ అయిన ఉద్యోగులకు శాలువ, మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా వారికి జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

Please Send Us Your Valuable Feedback to itadmn.gvmc@gov.in